సేవ చేసి..అభిమానం చాటి

- ప్రజా నాయకుడు కేసీఆర్
- ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా
- ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

కేసీఆర్ జన్మదినం సందర్భంగా కొత్తపేటలో కేక్‌కట్ చేసి ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తాకు తినిపిస్తున్న కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్ గౌడ్ తదితరులు

గడ్డిఅన్నారం డివిజన్ పీఅండ్‌టీ కాలనీలో.. మాజీ కార్పొరేటర్ ప్రవీణ్, బిచినేపల్లి వెంకటేశ్వర్‌రావు, రమేశ్ ముదిరాజ్, జక్కల శ్రీశైలం యాదవ్ తదితరులు

ఎల్బీనగర్, ఫిబ్రవరి 17 : తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెల్లో ఉన్న మహా నాయకుడు కేసీఆర్ అన్ని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా అన్నారు. తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ జన్మదిన వేడుకలను ఎల్బీనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు చీరల పంపిణీ, అనాథ విద్యార్థుల మధ్య కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా మాట్లాడుతూ.. కేసీఆర్ రాష్ట్ర సాధనకు చేసిన కృషి బంగారు తెలంగాణకు బాటలు వేసిన నేత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త పేట డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్ గౌడ్, బొగ్గారపు శరత్‌చంద్ర, కోతి నర్సిరెడ్డి, రవీందర్‌రెడ్డి, పాశం శ్రీకాంత్, కృష్ణ మూర్తి, డాక్టర్ గుప్తా, వెంకట్ పాల్గొన్నారు.

గడ్డిఅన్నారం డివిజన్‌లో..

గడ్డిఅన్నారం డివిజన్‌లోని పీఅండ్‌టీ కాలనీ చౌరస్తాలో కేసీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రవీణ్‌కుమార్, బిచినేపల్లి వెంకటేశ్వర్‌రావు, రమేశ్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్, బాలా గౌడ్, రవిచారి, రవీందర్‌రెడ్డి, యాద శంకర్, బుచ్చయ్య, కర్ణ శ్రీనివాస్, ప్రదీప్ గౌడ్, విక్కి గౌడ్, వాణి, లక్ష్మి, నాగ మణి తదితరులు పాల్గొన్నారు.

చైతన్యపురి డివిజన్‌లో..

చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో కనకదుర్గా దేవాలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి పూజలు చేయడంతో పాటు పారిశుధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం అనాథ విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, పవన్, గట్టు శ్రీనివాస్, రమణారెడ్డి, తిరుమల్‌రెడ్డి, శోభారాణి, జయశ్రీ, వీరన్న యాదవ్ పాల్గొన్నారు.

–కొత్తపేట డివిజన్ బీఆర్ఎస్ ఎస్సీ విభాగం నాయకుడు మల్లెపాక యాదగిరి కేసీఆర్ జన్మదినం సందర్భంగా మేడారం సమ్మక్క, సారలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బడంగ్‌పేటలో..

బడంగ్‌పేట, ఫిబ్రవరి 17: బడంగ్‌పేటలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో, మీర్‌పేటలో బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి ఆధ్వర్యంలో, తుక్కుగూడలో లక్ష్మయ్య ఆధ్వర్యంలో, మహేశ్వరంలో రాజు నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, దీప్‌లాల్ చౌహాన్, కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, సూర్ణగంటి అర్జున్, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బోయపల్లి శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్, సంతోష్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మలక్‌పేట, యాకుత్‌పురా నియోజకవర్గాల్లో ..

సైదాబాద్, ఫిబ్రవరి 17 : ఐఎస్ సదన్ డివిజన్ వినయ్‌నగర్ కాలనీలోని జీఎస్ఆర్ దవాఖానలో రోగులకు, సహాయకులకు మాజీ కార్పొరేటర్ సామ స్వప్నసుందర్ రెడ్డి పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ సదన్ డివిజన్ అధ్యక్షులు మెట్టు భాస్కర్ రెడ్డి, దర్శనం నర్సింగ్‌రావు, శ్రీనివాస్, ఇబ్బు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో..

సైదాబాద్ డివిజన్ పరిధిలోని సైదాబాద్ కుర్మబస్తీలోని మూడు గుళ్ల అంగన్‌వాడీ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మలక్‌పేట నియోజకవర్గం నాయకురాలు, డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ చిన్నారుల మధ్య కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పగిళ్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, పరమేశ్, సుభాష్ కాటేకర్, మధురి, జ్యోతి, రాధ, ప్రమీల, రమేశ్, హరి, మల్లేశ్, ప్రసూన్, శ్రీకర్, నవీన్, భాస్కర్ పాల్గొన్నారు. అదే విధంగా అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఎం. శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచికంటి జగదీశ్, ఇమ్రాన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

హస్తినాపురం డివిజన్‌లో..

వనస్థలిపురం, ఫిబ్రవరి 17: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను హస్తినాపురం డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ పద్మానాయక్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సత్యం చారి, సయీద్ పాషా, శ్రీరాములు గౌడ్, రెడ్డిమల్ల పెద్ద కృష్ణ, సాల్వా చారి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

కర్మన్‌ఘాట్ చౌరస్తాలో..

చంపాపేట, ఫిబ్రవరి 17: బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కర్మన్‌ఘాట్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ కమిటీ పాల కమండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి హాజరై ఆలయ ధర్మకర్తలు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ కమిటీ ధర్మకర్తలు గోగిరెడ్డి అంజిరెడ్డి, మేక సురేందర్‌రెడ్డి, చీర తిరుమలేశ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సుంకోజు కృష్ణమాచారి, నాయకులు ఉమామహేశ్వర్, గౌరిదేవి రాజు, మద్దెల నరేశ్, నిషీకాంత్‌రెడ్డి, చేగోని మల్లేశ్ గౌడ్, జగదీశ్, శాగ రోజారెడ్డి, మాల్‌పటేల్ వసంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో..

కందుకూరు, ఫిబ్రవరి 17: కందుకూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ కాకి రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి, యూత్ నాయకులు తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, బర్కం వెంకటేశ్, డైరెక్టర్ పొట్టి ఆనంద్, మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జంగయ్య, దేవేందర్, పొన్న అంజయ్య, సురుసాని సుదర్శన్ రెడ్డి, కాసోజు ప్రశాంత్‌చారి, దేశం మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

చైతన్యపురి డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో.. కేసీఆర్ జన్మదినం సందర్భంగా పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ

దిల్‌సుఖ్‌నగర్ కనకదుర్గా దేవాలయంలో 101 కొబ్బరికాయలు కొట్టిన మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి తదితరులు

మీర్‌పేటలో పండ్లు పంపిణీ చేస్తున్న డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి

సైదాబాద్ కుర్మబస్తీ మూడుగుళ్ల అంగన్‌వాడీ కేంద్రం వద్ద చిన్నారుల మధ్య కేక్‌కట్ చేస్తున్న మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి తదితరులు

కందుకూరులో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

హస్తినాపురంలో.. పద్మానాయక్, సత్యం చారి తదితరులు

అతి తక్కువ వ్యయంతో నిరుపేద వ్యక్తికి ఆపరేషన్

బాధితుడితో డాక్టర్ చింతపల్లి సందీప్‌రెడ్డి, ఆపరేషన్ చేసిన వైద్య బృందం

వనస్థలిపురం, ఫిబ్రవరి 17: ఓరల్ క్యాన్సర్‌కు అధునాతన వైద్య విధానంతో వనస్థలి హాస్పిటల్ వైద్యులు విజయవంతంగా శస్త్ర చికిత్సను నిర్వహించారు. డాక్టర్ చింతపల్లి సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలోని వైద్య బృందం 6గంటల పాటు ఆపరేషన్ నిర్వహించారు. నగరానికి చెందిన రామంత్ అనే వ్యక్తి రోజువారీ కూలీ చేస్తూ జీవిస్తున్నాడు. గుట్కాల వాడకం వలన అతడికి నోటి క్యాన్సర్ వచ్చింది. దానిని బాగు చేయించుకునేందుకు భారీ ఖర్చు అవుతుండటంతో వనస్థలిపురంలోని వనస్థలి హాస్పిటల్‌లో సందర్శించారు. హాస్పిటల్‌లోని ముఖము, తల, మెడ సర్జరీ విభాగం వైద్యులు క్యాన్సర్‌ను నిర్ధారించి పరీక్షలు నిర్వహించారు. బాధితుడికి అధునాతన వైద్య విధానంతో ఆపరేషన్ నిర్వహిస్తే పూర్తిగా నయం అవుతుందని తేల్చారు. దీంతో డాక్టర్ సందీప్‌రెడ్డి, డాక్టర్ నవీన్, డాక్టర్ అభిషేక్, డాక్టర్ కృష్ణారెడ్డి వైద్య బృందం గత వారం ఆపరేషన్ చేశారు. ఐదురోజుల పాటు పరిశీలనలో ఉంచారు. బాధితుడు పూర్తిగా కోలుకున్నట్లు వైద్యులు తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో ఓరల్ క్యాన్సర్‌ను ఛేదించి తమ వైద్యులు విజయవంతమయ్యారని దవాఖాన నిర్వాకుడు కిశోర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వైద్య బృందాన్ని, కోలుకున్న బాధితుడు రామంత్‌ను ఆయన అభినందించారు.



ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ మాజీ ఇన్‌చార్జి కాచం సత్యనారాయణ జన్మదినం సందర్భంగా చైతన్యపురి చౌరస్తాలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తాతో పాటు హయత్‌నగర్ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.
–ఎల్బీనగర్, ఫిబ్రవరి 17

అప్పు తీర్చమని అడిగితే... హత్య చేశాడు

వనస్థలిపురం, ఫిబ్రవరి 17 : తన వద్ద అప్పుగా తీసుకున్న డబ్బులను ఇవ్వాలని అడిగిన మహిళను ఓ వ్యక్తి హత్య చేశాడు. ఈ ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... నల్గొండ మండలం చర్లపల్లికి చెందిన ఎరుకల సత్తయ్య, లక్ష్మమ్మ(53) దంపతులు. బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి శివారులోని కమ్మగూడంలో నివాసముంటూ కూలీ పనులు చేస్తున్నారు. వరుసకు అల్లుడైన రాజు(30) కారు డ్రైవర్‌గా పనిచేస్తూ కమ్మగూడలోని ఇందిరమ్మ కాలనీలో ఉంటున్నాడు. రాజు తన అవసరం కోసం లక్ష్మమ్మ దగ్గర కొంత డబ్బును అప్పుగా తీసుకున్నాడు. మూడేండ్లయినా తిరిగి ఇవ్వలేదు. దీంతో ఆమె పలు మార్లు గట్టిగా అడిగింది. శనివారం సాయంత్రం కమ్మగూడలో రాజును కలిసి తన అప్పు చెల్లించాలని నిలదీసింది. దీంతో ఇద్దరి మధ్య మాటామాట పెరిగింది. ఆగ్రహానికి గురైన రాజు పక్కనే ఉన్న ఇటుకతో లక్ష్మమ్మ తలపై కొట్టాడు. దీంతో ఆమె తలకు తీవ్ర గాయమై, అక్కడిక్కడే మృతి చెందింది. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జల్‌పల్లిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం

వినయ్‌నగర్ కాలనీలోని జీఎస్ఆర్ దవాఖానలో కేక్ కట్‌చేసి రోగులకు పండ్లు, మిఠాయిలను పంపిణీ చేస్తున్న ఐఎస్ సదన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్నసుందర్ రెడ్డి తదితరులు

ఎమ్మెల్యేను కలిసిన ఎంపీడీఓలు

కందుకూరు, ఫిబ్రవరి 17 : కందుకూరు, మహేశ్వరం మండలాలకు నూతన ఎంపీడీఓలుగా నియమితులైన సరిత, శైలజ శనివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమె నివాసానికి వెళ్లి మొక్కను అందజేశారు.

బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ వార్షికోత్సవం

మన్సూరాబాద్, ఫిబ్రవరి 17: మన్సూరాబాద్ బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. బచ్‌పన్ అకాడమిక్స్ రీజినల్ డైరెక్టర్లు కె.శ్రీకాంత్‌రెడ్డి, కె.రూపారెడ్డి, రీజినల్ ఆపరేషన్స్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ కె.కౌశిక్‌రెడ్డి, ఆపరేషన్ అండ్ మార్కెటింగ్ కంట్రీ హెడ్ గిరీశ్ మక్వన జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మన్సూరాబాద్ బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ కోఆర్డినేటర్ నాగలక్ష్మి, అడ్మిన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చైన్‌మన్ మృతికి సంతాపం

ఈశ్వరయ్య(ఫైల్)

కందుకూరు, ఫిబ్రవరి 17 : కందుకూరు రెవెన్యూ కార్యాలయంలో చైన్‌మన్‌గా విధులు నిర్వహిస్తున్న మేళ్ల ఈశ్వరయ్య శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న తాసీల్దార్ గోపాల్, రంగారెడ్డి వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్, నాయబ్ తాసీల్దార్ తాజుద్దీన్, రెవెన్యూ సిబ్బంది రూ.10వేల ఆర్థిక సాయం చేసి.. సంతాపం తెలిపారు.

రూ.9లక్షల చోరీ.. అరెస్ట్

సైదాబాద్, ఫిబ్రవరి 17 : కారు డిక్కీలో పెట్టిన రూ.9లక్షల నగదును కాజేసిన వ్యక్తిని మలక్‌పేట పోలీసు అరెస్ట్ చేశారు. మూసారాంబాగ్ శ్రీపురం కాలనీకి చెందిన రాజ్‌కుమార్ కేడియా వ్యాపారి. గురువారం హిమాయత్ నగర్ నుంచి తన కారు డిక్కీలో రూ.9లక్షల పెట్టుకొని వచ్చాడు. రాత్రి వాటిని తీసుకోవటం మరిచిపోయి పార్కింగ్ చేసిన కారు తాళాలను తన డ్రైవర్ సైదాబాద్ సింగరేణికాలనీకి చెందిన బోడుపల్లి సురేంద్రచారికి ఇచ్చాడు. శుక్రవారం కారు డిక్కీలో పెట్టిన రూ.9లక్షల కనిపించకపోవటంతో రాజ్‌కుమార్ కేడియా మలక్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు డ్రైవర్ బొడుపల్లి సురేంద్రచారిని అదుపులోకి తీసుకుని అతడి వద్ద నుంచి రూ.9లక్షల స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించన్నట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

కులగణన బిల్లు చారిత్రాత్మకం

రామంతాపూర్/కాప్రా/చర్లపల్లి, ఫిబ్రవరి 17: రాష్ట్రంలో కులగణన కోసం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడం చారిత్రాత్మకమని ఉప్పల్ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్‌రెడ్డి, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. అసెంబ్లీలో కుల గణన కోసం బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా ఉప్పల్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి ఆదేశాలనుసారం సైనిక్‌పురి చౌరస్తాలో, రామంతాపూర్ ప్రధాన రహదారిలో, చర్లపల్లి డివిజన్ చక్రీపురం చౌరస్తాలో జ్యోతిరావుపులే విగ్రహానికి శనివారం కార్పొరేటర్ స్వర్ణరాజు ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు.

అన్నదానం చేస్తే ఎంతో పుణ్యం

అన్నదానం చేస్తే ఎంతో పుణ్యం కలుగుతుందని డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. శనివారం కర్మన్‌ఘాట్‌లోని కావ్య శానిటేషన్ వ్యాపార సముదాయం ముందు మంచుకొండ పద్మజ రామూర్తి దంపతుల పెండ్లి రోజు సందర్భంగా వారు అందజేసిన సహకారంతో కర్మన్‌ఘాట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ముఖ్య అతిథిగా కర్మన్‌ఘాట్‌లోని వెంకటేశ్వర హాస్పిటల్ నిర్వాహకుడు డాక్టర్ వేణుగోపాల్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కర్మన్‌ఘాట్ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు బిల్లకంటి కిరణ్‌కుమార గుప్తా, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అనంతుల రవిశెట్టి, సంఘ సభ్యులు ఆకుల సంతోష్‌కుమార్, ఆకుల రమాకాంత్ గుప్తా, పద్మనారాయణ, కూన సతీశ్ గుప్తా, పూర్ణాల కిరణ్‌కుమార్, వీరమల్ల సురేశ్, బీజాల శ్రీను, అరుణ్‌తేజ్ పాల్గొన్నారు.
– చంపాపేట, ఫిబ్రవరి 17

సత్కారం..

విద్యార్థులను ఉద్యోగస్తులుగా తీర్చిదిద్దడంలో ఐఏసీఈ కోచింగ్ సెంటర్ కృషి మరువలేనిదని డీసీపీ మధుకర్ స్వామి, చైర్మన్ వినయ్ కుమార్‌రెడ్డి అన్నారు. శ్రీ సాయి ఫంక్షన్‌హాల్‌లో ఐఏసీఈ శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ సభకు వారు హాజరై మాట్లాడారు. ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగాలు పొందిన 1500 మంది, 117 మంది ఎస్సై ఉద్యోగాలు పొందారు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రుల సమక్షంలో జ్ఞాపికలు అందిజేసి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాస్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.
– ఆర్కేపురం, ఫిబ్రవరి 17

హయత్‌నగర్ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్యను కలిసి శుభకాంక్షలు తెలిపిన నాయకులు బేర బాలకిషన్, ఆకుల అరవింద్ తదితరులు
– ఎల్బీనగర్, ఫిబ్రవరి 17

కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శిగా వక్కలంక

ఆర్కేపురం, ఫిబ్రవరి 17 : కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శిగా సరూర్‌నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీకి చెందిన వక్కలంక శ్రీనివాస్‌రావు నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి శనివారం వక్కలంకకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వక్కలంక శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. రానున్న ఎంపీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అందుకు అనుగుణంగా పార్టీ శ్రేణులు సమాయత్తం చేసేవిధంగా కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారికి అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం దక్కుతుందన్నారు. తనకు అప్పగించిన ఈ పదవికి తగిన న్యాయం చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మహేశ్‌కుమార్‌గౌడ్, కిచెన్నగారి లక్ష్మారెడ్డి, మధుయాష్కీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వక్కలంక శ్రీనివాస్‌రావుకు నియామక పత్రాన్ని అందజేస్తున్న చల్లా నరసింహారెడ్డి

గుడిసెవాసులందరికీ పట్టాలు ఇవ్వాలి

సైదాబాద్, ఫిబ్రవరి 17 : యాకుత్‌పురా నియోజకవర్గం పరిధిలో వివిధ ప్రాంతాల్లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న గుడిసెవాసులందరికీ పట్టాలు ఇవ్వాలని, మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ శనివారం సీపీఐ పార్టీ ఐఎస్ సదన్ డివిజన్ కార్యదర్శి షేక్ మహమూద్ ఆధ్వర్యంలో సైదాబాద్ మండల తాసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన హైదరాబాద్ జిల్లా సీపీఐ ప్రధాన కార్యదర్శి ఛాయాదేవి, తెలంగాణ గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి అంజయ్యనాయక్, సహాయ కార్యదర్శి యాదగిరి, సీనియర్ నాయకులు ఆర్. శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ మిగులు స్థలాల్లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేద ప్రజలందరికీ స్థానికంగా ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సొసైటీల పేరుతో అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, గుడిసెలను తొలగిస్తామంటూ పేద ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. గుడిసెవాసులకు న్యాయం జరిగేంతవరకు వారి తరుపున పోరాటం చేస్తామని పేర్కొన్నారు. అనంతరం సీపీఐ నాయకులు సైదాబాద్ మండల తాసీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర నాయకులు చంద్రమోహన్, అమీనా, రూప్‌సింగ్, అంజయ్య, వర్త్యా, దశరథ్ నాయక్, రేణుక, విజయ్, ముత్యాలీ, నాగరాజ్, చంద్రయ్య, వెంకటేశ్, యాదయ్య, భారతి, మహబూబ్, కార్తిక్, లతీఫ్, జబ్బార్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సైదాబాద్ మండల తాసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

వాడీవేడిగా బడంగ్‌పేట కౌన్సిల్ సమావేశం

బడంగ్‌పేట, ఫిబ్రవరి 17: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఎజెండాలో ఉన్న 18 అంశాలపై సమావేశంలో సభ్యులు చర్చించారు. అభివృద్ధి పనుల కోసం చేపట్టిన అంచనా వ్యాయాలను సభ్యులు ఆమోదం తెలిపారు. ఇంజినీరింగ్ విభాగంలో పర్నీచర్ వర్కుల కోసం పది లక్షలు ఎలా పెడుతారని బాలాపూర్ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. కార్యాలయంలో ఎవరికి లేని విధంగా ఒక్క సెక్షన్‌కు ఎందుకు అదనంగా నిధులు కేటాయించాల్సి వచ్చిందన్నారు. కౌన్సిల్ సమావేశంలో బలహీన వర్గాలను అవమాన పరుస్తున్నారని డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ ఆరోపించారు. వేదికపై డిప్యూటీ మేయర్ కూర్చునే అవకాశం ఎందుకు కల్పించరని ప్రశ్నించారు. నాలుగేండ్లుగా చెబుతున్నా.. ఎందుకు అవకాశం ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌కు ఒక న్యాయం బడంగ్‌పేట కార్పొరేషన్‌కు ఒక న్యాయం ఉంటుందా అన్ని అధికారులు, మేయర్‌తో వాగ్వివాదానికి దిగారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి.రఘు, కార్పొరేటర్లు యాతం పవన్ యాదవ్, ఏనుగు రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఇంద్రసేన, సుదర్శన